GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
గురువారం 21-05-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



### ఎర్రమట్టి తరలింపులో

# సర్పంచ్ వాటేంత..?

- దెగ్గరుండి మరి ఎర్రమట్టిని తరలిస్తున్న సర్పంచ్
- అడిగితే అభివృద్ధి పనులకంటూ మాటదాటవేస్తున్న వైనం.
- చూసి చూడనట్లు వదిలేస్తున్న అధికారులు
- రాజకీయ అందడండాలే దీనికీ కారణమా..?
- ఎర్రమట్టి తరలింపు పై అధికారులు విచారణ చేస్తారా లేదా చూడాలి.

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

అభివృద్ధి పనులు అడ్డుపెట్టుకొని మండలంలోని చిట్టిగిద్ద గ్రామ సమీపం నుండి స్థానిక సర్పంచ్ ఎర్రమట్టి అక్రమ దందా సాగిస్తున్నాడు.గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తున్ననని గ్రామ ప్రజలను మభ్యపెడుతూ ట్రాక్టర్,టిప్పర్ యజమానులతో కుమ్మక్కై ఎలాంటి అనుమతులు లేకుండా ఎర్రమట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నాడు.ఒక్కో ట్రాక్టర్ కు సుమారు రూ.3 వేలు,టిప్పర్ కు రూ.6వేల వరకు ట్రాక్టర్, టిప్పర్ యజమానులతో మాట్లాడి దానిలో కూడ కమిషన్ సర్పంచ్ శ్రీధర్ రావు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఎవరైనా అధికారి సమాచారం తెలుసుకొని విచారణకు

మిగతా 2లో

## జగిత్యాల జిల్లాలో

# ఘోర విషాదం



2లో

### పంచాయతీ సిబ్బంది, అధికారుల నిర్లక్ష్యం..

# సమస్యలలో రత్తిపల్లి

- పట్టించుకోని కార్యదర్శి,వినని కార్మికులు
- కాలనీల్లో పేరుకుపోయిన చెత్తా చెదారం
- రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం
- అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** గ్రామములో సమస్యలు పరిష్కరించే అధికారే నిర్లక్ష్యం వహిస్తూ,సమస్యలు దృష్టికి తీసుకెళ్లిన వార్డు సభ్యులను పట్టించుకోకుండా చూస్తున్న వైనం. ఆ గ్రామంలో పంచాయతీ కార్మికులు కూడా నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజల మండిపాటు.మునుగోడు మండల పరిధిలోని రత్తిపల్లి



మిగతా 2లో

# జగిత్యాల జిల్లాలో ఘోర విషాదం

**కోనేరులో పడి ముగ్గురు చిన్నారులు మృతి**

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్) :** మేడిపల్లి మండలం కొండపూర్ గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఆటలాడుకుంటూ వెళ్లిన ముగ్గురు అమాయక చిన్నారులు ప్రమాదవశాత్తు కోనేరులో పడి ప్రాణాలు కోల్పోయారు. ఈ హృదయవిదారక ఘటన మేడిపల్లి మండల పరిధిలోని కొండపూర్ గ్రామంలో ఇవాళ సాయంత్రం చోటుచేసుకుంది. ఒకేసారి ముగ్గురు చిన్నారులు మృతి చెందడంతో గ్రామంలో ఒకేసారి తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే.. కొండపూర్ గ్రామానికి చెందిన మనవిత్ (10), మనస్విని (9), షర్వింద్ (7) అనే ముగ్గురు చిన్నారులు ఆడుకోవడానికి బయటకు వెళ్లారు. ఈ క్రమంలో గ్రామంలోని కోనేరు సమీపంలోకి వెళ్లిన చిన్నారులు ప్రమాదవశాత్తు అందులో పడిపోయారు. లోతు ఎక్కువగా ఉండటంతో నీటి నుంచి బయటకు రాలేక ఊపిరాడక ముగ్గురూ నీటిలోనే ప్రాణాలు విడిచారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. చిన్నారులు కోనేరులో పడిపోయిన విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఆ వెంటనే మేడిపల్లి పోలీసులు హుటాహుటిన స్పాట్‌కు చేరుకున్నారు. స్థానికుల సాయంతో కోనేరులో గాలించి చిన్నారుల మృతదేహాలను వెలికితీశారు. ముక్కుపచ్చలారని చిన్నారుల శవాలను చూసి తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అయితే, ఈ ప్రమాదానికి సంబంధించి పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది.

# 27 నుంచి పాలీసెట్ కౌన్సిలింగ్ ప్రారంభం

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 20:** పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పాలీసెట్-2026 వెబ్ కౌన్సిలింగ్ ప్రక్రియ ఈ నెల 27వ తేదీ నుంచి ప్రారంభం కానుందని సంగారెడ్డి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ పి. జానకి దేవి తెలిపారు. పాలీసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులు ఈ నెల 27 నుంచి 31వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా ఫీజు చెల్లించి స్లాట్ బుకింగ్ చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ నెల 29 నుంచి జూన్ 3 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌తో పాటు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. జూన్ 6న సీట్ల కేటాయింపు జరుగుతుందని, విద్యార్థులు ముఖ్యమైన తేదీలను గమనించి కౌన్సిలింగ్ ప్రక్రియ ద్వారా మాత్రమే కళాశాలల్లో ప్రవేశాలు పొందాలని సూచించారు.



పాలిటెక్నిక్ విద్య ద్వారా విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు, ఉజ్వల భవిష్యత్తు లభిస్తాయని ప్రిన్సిపల్ పి. జానకి దేవి తెలిపారు.

# పంచాయతీ సిబ్బంది, అధికారుల నిర్లక్ష్యం.. సమస్యలలో రత్తిపల్లి

(మొదటి పేజీ తరువాయి)

గ్రామంలో పంచాయతీ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులుగా ప్రశ్నిస్తున్నా, పంచాయతీ కార్మికులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కనీసం వార్డు సభ్యుల మాటలకు కూడా విలువ ఇవ్వకుండా విధుల్లో తీవ్ర అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. సమయపాలన పాటించక ుండా గ్రామ కార్యదర్శి నిత్యం అందుబాటులో ఉండకుండా వెళ్లిపోవడంతో అసలు కార్యదర్శి వస్తుండా లేదా అన్న సందిగ్ధంలో గ్రామ ప్రజలు. గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలు, ఇతర ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి స్పందన కరువైంది.అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల గ్రామంలోని వీధులన్నీ చెత్తాచెదారంతో నిండిపోయి, అక్కడక్కడ దుర్వాసన వెదజల్లుతున్నాయి. దీనివల్ల గ్రామంలో అంటురోగాలు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు., గ్రామంలోని ప్రధాన రహదారి మధ్యలో ఒక విద్యుత్ స్తంభం అత్యంత ప్రమాదకరంగా ఉంది. రాత్రి వేళల్లో వాహనదారులు, బాటసారులు ఈ స్తంభాన్ని గమనించక ప్రమాదాల బారిన పడుతున్నారు. ఏ క్షణంలో ఏ పెద్ద ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్థులు భయాందోళనలకు గురవుతున్నారు.ఈ విషయంపై పంచాయతీ,సంబధిత అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్నా ఎవరూ స్పందించకపోవడం దారుణం.దకావున, జిల్లా ఉన్నతాధికారులు మరియు మండల అధికారులు తక్షణమే స్పందించి, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.అలాగే రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని వెంటనే తొలగించి, గ్రామంలో పారిశుద్ధ్య పనులను మెరుగుపరచాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





# ఎర్రమట్టి తరలింపులో సర్పంచ్ వాటేంత..?

(మొదటి పేజీ తరువాయి)

రాగ గ్రామంలో రోడ్డు వేస్తున్నామని, పలు అభివృద్ధి పనులకు మట్టిని వాడుకుంటున్నామని సర్పంచ్ శ్రీధర్ రావు చెప్పుకొస్తున్నారు.కనీసం మండల సంబంధిత అధికారులు సమాచారం లేకుండా ఎర్రమట్టి అక్రమ రవాణా చేస్తున్న కూడా ఆ సర్పంచ్ పై ఏ అధికారి చర్యలు తీసుకోవడం లేదంటే ఆయన వెనుక రాజకీయ అండదండాలు ఉన్నాయనే వినికిడి వినిపిస్తుంది.

**ఆ సర్పంచ్ కి ఎర్రమట్టితో దందాకు సంబంధం ఉందా..?**

చిట్టిగిద్ద సర్పంచ్ కి ఎర్రమట్టి దందాకు సంబంధం ఉందా..? ఒకవేళ సంబంధం లేకపోతే తరలిస్తున్న చోట ఆ సర్పంచ్ ఎందుకు ఉన్నట్లు..? మట్టి దందాను ఆ సర్పంచ్ ఆపడానికి వస్తే సంబంధిత అధికారులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదు..?ఎర్రమట్టిలో సర్పంచ్ శ్రీధర్ రావుకు పర్సంటేజ్ వస్తున్నందుకే ఎర్రమట్టి సహకరిస్తున్నట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులకు సమాచారం ఇస్తే తాను చేసే దండా బయటపడుతుందని చెప్పకుండా గుట్టు చప్పుడుగా ఎర్రమట్టి దందా కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది.

**అవును తరలించిన..**

అవును ఎర్రమట్టి పట్టా తరలించాను.ఆ భూమి పట్టాదారును అడిగిన అధికారుల పర్మిషన్ మాకెందుకని చిట్టిగిద్ద సర్పంచ్ తెలపడం విమర్శలకు తవిస్తుంది.అధికారులకు కూడా చెప్పినాన్నని ఆయన చెప్పారు.అంటే ఈ మట్టి దందాలో అధికారులకు కూడా పర్సంటేజీలు వెళ్తున్నాయానే అనుమాన్నాలు వెల్లువెత్తుతున్నాయి.ఇదే విషయం పై గ్రామపంచాయతీ జీపీఓని వివరణ కోరగా ఇది వరకే గ్రామ సర్పంచ్‌కి తెలియజేశం .మంగళవారం ఎర్రమట్టి తరలింపు విషయం మాకు తెలియదు.ఎర్రమట్టి తరలింపు పై విచారణ చేసి పై సంబంధిత అధికారులకు అందజెస్తాం.

# రెండవ పర్యాయం మోటకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్నికైన గంగపురం మల్లేష్

**ఆత్మకూరు(ఎం),మే20/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన ఎన్నికలో(మరోసారి) రెండోవ పర్యాయం మోటకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన గంగాపురం మల్లేష్ కి శుభాకాంక్షలు తెలియజేసిన మోటాకొండూర్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొల్లూరి హరిబాబు మరియు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు.





# మునుగోడు 108 సేవలు భేష్....తల్లి బిడ్డ క్షేమం

108 వాహనంలో మగబిడ్డకు జన్మనిచ్చిన గర్భిణీ

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** 108 అంబులెన్స్ వాహనంలో గర్భిణీ మగబిడ్డకు జన్మనిచ్చిన ఘటన మునుగోడు మండలములో చోటుచేసుకుంది. 108 టెక్నీషియన్ గుంటి రమేష్ తెలిపిన వివరాల ప్రకారం మునుగోడు మండల పరిధిలోని గుండ్లోరిగూడెం చెందిన జంగిలి విజయలక్ష్మి మంగళవారం రాత్రి పురిటి నొప్పులు రావడంతో 108 వాహనానికి సంచారం అందించగా వెంటనే గ్రామానికి చేరుకొని నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో నల్లగొండ సమీపంలో చేరుకోగానే మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లిబిడ్డ ఆరోగ్యం క్షేమంగా ఉందని తెలిపారు..తల్లి బిడ్డలను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పినట్లు తెలిపారు..గర్భిణీ కుటుంబసభ్యులు టెక్నీషియన్ రమేష్ ను పైలెట్ మున్నీరు ను అభినందించారు..వరుసగా గర్భిణీ స్త్రీలను క్షేమంగా డెలివరీ చేస్తూ న్న టెక్నీషియన్ రమేష్ ను పలువురు వైద్యులు అభినందిస్తున్నారు.

# ఈ నెల 25 వరకు రెండవ విడత దోస్త్ అడ్మిషన్లు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం ఎస్ ఆర్ బి జీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి లో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరడానికి రెండవ విడత అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈనెల 25 రిజిస్ట్రేషన్ కు చివరి తేదీ కావడంతో విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెబ్ ఆప్షన్ల కు 26వరకు అవకాశం ఉందని తెలిపారు మొదటిదశలో రిజిస్ట్రేషన్ చేయలేకపోతే ఈ రెండవ విడత లో చేసుకోవాలని తెలిపారు కాగా మొదటి దశ నమోదైన వారు 23 వరకు రిపోర్ట్ చేయాలని వెల్లడించారు



# ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం

- తాగునీటి ట్యాంక్‌లో కోతుల మృతదేహాల కలకలం.
- కుదాభక్షపల్లిలో, సర్పంచ్ అధికారుల ఘోర నిర్లక్ష్యం.
- జిల్లా కలెక్టర్ చర్యలకు గ్రామస్తుల డిమాండ్



**మర్రిగూడ (క్రైమ్ మిర్రర్):** అధికారుల తీవ్ర నిర్లక్ష్యం, ప్రజా ప్రతినిధుల బాధ్యతారాహిత్యం, అమాయక ప్రజల ప్రాణాలు గాల్లో దీపాల్లా మారుతున్నాయి. ప్రతి పౌరుడికి స్వచ్ఛమైన తాగునీరు అందించాల్సిన, కనీస బాధ్యతను మరిచిన స్థానిక గ్రామ పంచాయతీ అధికారులు ఏకంగా, ప్రజల ఆరోగ్యాలతో ప్రాణాంతక చెలగాటమాడుతున్నారు. నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం, కుదాభక్షపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల, ప్లాట్లలో తాగునీరు సరఫరా చేసే సాగర్ వాటర్ ట్యాంక్‌లో, కుళ్ళిపోయిన కోతుల మృతదేహాలు లభ్యమవడం, స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ట్యాంకులకు సరైన మూతలు లేకపోవడం, వాటిని క్రమ పద్ధతిలో పర్యవేక్షించకపోవడం వల్లే, ఈ ఘోరం జరిగిందని స్పష్టమవుతోంది. నీటి ట్యాంక్‌లో పడి కోతులు మరణించి రోజులు కావడంతో, ఆ కళేబరాలు నీటిలోనే కుళ్ళిపోతూ, ట్యాంక్ అంతా విషపూరితంగా మారిన పరిస్థితి, నిండు నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. ఈ అపరిశుభ్రతను, ఘోరాన్ని కనీసం గమనించని పంచాయతీ సిబ్బంది, అదే కంపుకొడుతున్న కుళ్ళిన నీటిని, యథేచ్ఛగా గ్రామస్తులకు సరఫరా చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా సరఫరా అవుతున్న నీరు, దుర్వాసన వస్తున్నా, రంగు మారినా అధికారులు ముందస్తుగా స్పందించకపోవడం గమనార్హం. ఈ విషపూరితమైన నీటిని తాగిన కుదాభక్షపల్లి గ్రామస్తులు, ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని ప్రచారం.!? కనీసం తాగునీటి ట్యాంకులను పరిశీలించాలనే జ్ఞానం కూడా, అధికారులకు లేకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు గ్రామాల్లో పారిశుధ్యాన్ని, తాగునీటి శుద్ధతను నిరంతరం పర్యవేక్షించాల్సిన పంచాయతీ కార్యదర్శి, తన విధులను పూర్తిగా గాలికి వదిలేశారని, కార్యాలయ గదులకే పరిమితమై ప్రజల ప్రాణాలను పణంగా పెట్టారని స్థానికులు మండిపడుతున్నారు. ఈ అమానవీయ, అత్యంత నిర్లక్ష్య పూరితమైన ఘటనపై, జిల్లా కలెక్టర్ తక్షణమే ప్రత్యేక దృష్టి సారించి, క్షేత్రస్థాయి విచారణకు ఆదేశించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అమాయక ప్రజల జీవితాలతో ఆటలాడుకున్న వారిని ఏ హోదాలో ఉన్న తక్షణమే సస్పెండ్ చేయాలని, కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన స్పందించి, గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామస్తులకు తక్షణ చికిత్స అందించాలని, తాగునీటి ట్యాంకులను పూర్తిగా శుద్ధి చేయించి, స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయాలని, లేనిపక్షంలో బాధ్యులపై చర్యలు తీసుకునేంత వరకు, మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు చేస్తామని పలువురు కుదాభక్షపల్లి గ్రామ ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

జోనల్ కమిషనర్‌ను కలిసిన మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 20:** భారతి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఈరోజు జోనల్ కమిషనర్ నారాయణ అమిత్‌ను కలిసి డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తన కార్పొరేటర్ పదవీకాలంలో మంజూరైన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని, కాంట్రాక్టర్లకు తగిన ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా బాంబే కాలనీలోని కమ్యూనిటీ హాల్ అద్దె ప్రస్తుతం రూ.15 వేలుగా నిర్ణయించబడిందని, ఆ ప్రాంతం స్లమ్ ఏరియా కావడంతో సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కనీస అద్దెను నిర్ణయించాలని కోరారు. అదేవిధంగా బాంబే కాలనీ రైతు బజార్‌కు సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో, దుకాణాల కేటాయింపును వెంటనే చేపట్టి రైతు బజార్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అలాగే ఎంఎంటీఎస్ హాల్ట్ రోడ్ నుంచి అన్నమయ్య ఎన్‌క్లేవ్ వరకు ప్రతిపాదిత బీటీ రోడ్ పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. ఈ అంశాలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ హామీ ఇచ్చినట్లు సింధు ఆదర్శ్ రెడ్డి తెలిపారు.




# మెడికల్ షాపుల బంద్ విజయవంతం

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** ఆన్లైన్ మందుల అమ్మకాల కోసం ప్రవేశపెట్టిన జీవో నంబర్ 817 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం మండల వ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్ విజయవంతమైందని మండల మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మెడికల్ షాపులు బంద్ పాటిస్తూ నిరసన వ్యక్తం చేసి కమలాపురం నుండి రాజుపేట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి మాట్లాడుతూ ఆన్లైన్ ద్వారా మందుల విక్రయాలు చేయడం అధికంగా డిస్కౌంట్ ఇవ్వడం ద్వారా నాసిరకమైన మందులు మార్కెట్లో చలామణి అవుతున్నాయని, దీని ద్వారా చిన్న మెడికల్ షాపుల పై తీవ్ర ప్రభావం చూపడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోకపోవడంతో ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఇచ్చిన పిలుపు మేరకు మండల వ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్ పాటిస్తున్నామన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి 817 జీవోను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మెడికల్ అసోసియేషన్ సెక్రటరీ సామల సాంబశివరావు,కోశాధికారి వాలాద్రి శ్రీనివాస్ రెడ్డి మెడికల్ షాప్ నిర్వాహకులు పాల్గొన్నారు.



# బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రముఖ ప్రైవేట్ పాఠశాలల్లో దళిత విద్యార్థులకు సీట్లు కేటాయించాలి

**కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున**



**నల్గొండ, మే 20(క్రైమ్ మిర్రర్ ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కీం (బాస్ ) క్రింద దళిత విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వమే పూర్తి వ్యయభారం భరించి నల్లగొండ జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాబోధన నిర్వహిస్తున్నదని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ కి కులవేక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ పథకం ద్వారా పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం లభిస్తున్నప్పటికీ ప్రస్తుతం కొన్ని పరిమిత ప్రైవేట్ పాఠశాలలకే బాస్ స్కీం పరిమితం కావడం వల్ల అనేక మంది దళిత విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సెయింట్ ఆల్ఫోన్సస్, లిటిల్ ఫ్లవర్ వంటి ప్రముఖ పాఠశాలల్లో బాస్ స్కీం కింద సీట్లు కేటాయించేవారని గుర్తుచేశారు. ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం అన్ని రకాల అనుమతులు, సౌకర్యాలు కల్పిస్తున్న నేపథ్యంలో పేద దళిత, గిరిజన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకొని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలను ఒప్పించి బాస్ స్కీం కింద ఎక్కువ సంఖ్యలో సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నల్లగొండ పట్టణంలోని క్రింది ప్రముఖ విద్యాసంస్థల్లో బాస్ స్కీం అమలు చేయాలని కోరారు: ఎస్పిఆర్ స్కూల్, ఎంవిఆర్ స్కూల్, ఏకలవ్య స్కూల్, సెయింట్ ఆల్ఫోన్సస్ స్కూల్, లిటిల్ ఫ్లవర్ స్కూల్, నారాయణ స్కూల్, శ్రీ చైతన్య స్కూల్, గౌతమ్ మోడల్ స్కూల్, వేదాంత స్కూల్, గీతం మోడల్ స్కూల్, మూర్తి స్కూల్, స్రవంతి స్కూల్, విప్లవ స్కూల్, ఓక్ ట్రీ స్కూల్, దళిత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని సంబంధిత పాఠశాల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి బాస్ స్కీం కింద తగిన సంఖ్యలో సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరుష రాములు జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహ బొల్లు రవీందర్ జిల్లా నాయకులు మాతంగి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సూరారం శివకేశవాలయ అభివృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా అధికారి

- గ్రామస్తుల సహకారంతో ఆలయంలో మెరుగైన సౌకర్యాలు
- భక్తుల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులకు వేగం
- ఆలయ నిర్వహణపై అధికారుల ప్రశంసలు



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని శివకేశవ ఆలయాన్ని దేవాదాయ శాఖ డీఆర్వి వరలక్ష్మి సాధారణ తనిఖీల్లో భాగంగా సందర్శించారు. ఆలయంలో జరుగుతున్న నిత్య పూజా కార్యక్రమాలు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఆదాయం-వ్యయాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఆలయ నిర్వహణ విధానం, పూజా కార్యక్రమాల నిర్వహణ, ఆలయ పరిశుభ్రత, భక్తులకు అందిస్తున్న సేవలపై జిల్లా అధికారి పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయంలో అన్ని కార్యక్రమాలు నియమ నిబంధనలకు అనుగుణంగా జరుగుతున్నాయని అభినందించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వంగల సత్యనారాయణ చారి ఆలయానికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారికి వివరించారు. భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా డీఆర్వి వరలక్ష్మి మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో శివకేశవ ఆలయంలో అభివృద్ధి పనులు కొనసాగడం అభినందనీయమని జిల్లా అధికారి పేర్కొన్నారు. గ్రామస్తులు ఆలయ అభివృద్ధిని తమ బాధ్యతగా భావించి ముందుకు రావడం సంతోషకరమన్నారు. భక్తుల సహకారంతో ఆలయంలో పలు సౌకర్యాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు. ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని అన్నారు. గ్రామస్థుల ఐక్యతతో ఆలయానికి ప్రత్యేక గుర్తింపు వస్తోందని కొనియాడారు. ఇలాగే భక్తులు, గ్రామ ప్రజలు కలిసి ఆలయ అభివృద్ధికి సహకరించాలని సూచించారు.

# ఆలయ నిర్మాణానికి కానుగుల జోగయ్య కన్యాకుమారి రూ.లక్ష విరాళం అందజేత

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి :**వెల్దండ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కానుగుల జోగయ్య కన్యాకుమారి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు బుధవారం లక్ష రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుర్జేటి ప్రభాకర్ దామోదర్ రెడ్డి శ్రీదేవి సింహారెడ్డి మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్ వార్డు నెంబర్ సభ్యులు జంగిలి ఆనంద్ శేఖర్ పిల్లి దేవేందర్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జంగిలి ప్రవీణ్ బిట్టి సైదులు టైలర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.





## వడ్ల కొనుగోలు కేంద్రాల్లో పోలీసు నిఘా

**దళారీలపై ప్రత్యేక దృష్టి**

**రైతులను ఇబ్బంది పెడితే చర్యలు: ఎస్సై శ్రీధర్**

**రామకృష్ణాపూర్, మే 20 (క్రైమ్ మిర్రర్):** వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. బుధవారం రామకృష్ణాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆదిల్పేట్, పోన్నారం, గుడిపల్లి వెంకటాపూర్ గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పట్టణ ఎస్ఐ శ్రీధర్ సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద ప్రశాంత వాతావరణంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాగేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎవరైనా గొడవలకు దిగినా, రైతులను ఇబ్బందులకు గురిచేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాల రాకపోకలతో సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నట్లు తెలిపారు. రైతులను మోసం చేసే దళారీలు, మధ్యవర్తులపై ప్రత్యేక నిఘా ఉంచామని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. రైతులు, ఐకేపీ సిబ్బంది, మిల్లర్ల యజమానులు పోలీసులకు సహకరించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని ఎస్ఐ శ్రీధర్ కోరారు.

## దేవరకొండలో ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసిన మెడికల్ షాపుల బంద్.




**దేవరకొండ టౌన్ మే 20 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ నియోజకవర్గంలో మెడికల్ షాపుల బంద్ ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది. 'ది ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్' జాతీయ సంస్థ పిలుపులో భాగంగా... 'ది తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్' మరియు స్థానిక 'దేవరకొండ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్' ఆధ్వర్యంలో ఈ బంద్‌ను నిర్వహించారు. బుధవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపుల యజమానులు స్వచ్ఛందంగా షాపులను మూసివేసి నిరసన తెలిపారు. అయితే, అత్యవసర సమయాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామని, ప్రజలు కూడా తమ నిరసనకు సహకరించాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. అత్యవసరం పరిస్థితులలో మెడిసిన్ ( మందులు) అమ్మేందుకు గార్లపాటి జగతయ్య మెడికల్ హాల్ అందుబాటులో ఉంచినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గార్లపాటి జగతయ్య, అధ్యక్షులు" గుంటోజు చంద్రశేఖర్ కార్యదర్శి - బాల గణేష్, కోషదికారి: పొట్ట బత్తుల శేఖర్,తదితరుల కార్యసద్యులు,తదితర కెమిస్ట్ సోదరులు రియాజ్, శ్రవణ్, రియాండ్, నాగరాజు, మారం మల్లయ్య , కృష్ణ ( అపోలో ),( మెడిప్లస్ ) ప్రశాంత్, బాబా, తదితరులు పాల్గొన్నారు..

# కాగజ్ మద్దూర్ అనుమతులకు మించి మట్టి దోపిడి..?

- కాగజ్ మద్దూర్‌లో ప్రభుత్వ భూమిలో అక్రమ తవ్వకాలు
- 500 ట్రిప్పుల అనుమతి.. 2000 ట్రిప్పుల మట్టి మాయం..?
- ప్రభుత్వ భూమిని ప్రైవేట్ జేబుల్లోకి నెట్టేశారా..?
- ఫిర్యాదులు చేసినా కదలని అధికారులు..!
- అడవిని అడ్డాగా చేసుకుని మట్టి దందా..?
- రూ.1.90 లక్షలు చెల్లించి రూ.40 లక్షల సహజ సంపద దోపిడి..?
- ఎక్స్కవేటర్లతో, భారీ టిప్పర్లతో మొండి గుట్ట గల్లంతు..!
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా.. ఫలితం మాత్రం శూన్యం..!
- ప్రభుత్వానికి రూ.40 లక్షల నష్టం జరిగిందని ఆరోపణలు..!
- రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ప్రభుత్వ గుట్టలే బలి ఇస్తారా..?
- మట్టి మాఫియాకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అధికారుల అండదండలా..?
- అడవి అంచున అక్రమ తవ్వకాలపై గ్రామస్తుల ఆగ్రహం..!
- ప్రభుత్వ భూమి ఎవరి సొత్తు..? గ్రామంలో హాట్ టాపిక్..!
- తప్పుడు సర్వే రిపోర్టులతో అనుమతుల మంజూరు చేసిన రెవెన్యూశాఖ..!
- సహజ సంపదను కాపాడేది ఎవరు..? గ్రామస్తుల ఆవేదన..!

**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 20:** మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం కాగజ్ మద్దూర్ గ్రామ శివారులో ప్రభుత్వ భూమిలో భారీగా మట్టి అక్రమ తవ్వకాలు జరిగాయంటూ గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్ 63/1లో ఉన్న 14.20 ఎకరాల ప్రభుత్వ భూమిలో మొండి గుట్టను అనుమతులకు మించి తవ్వి వేలాది ట్రిప్పుల మట్టిని తరలించారని వారు ఆరోపించారు. గ్రామస్తుల కథనం ప్రకారం స్థానిక ఎమ్మార్వో ఇచ్చిన తప్పుడు సర్వే నివేదికల ఆధారంగా మైనింగ్ అధికారులు కేవలం 500 ట్రిప్పులకు మాత్రమే అనుమతి ఇచ్చారని తెలిపారు. అయితే బీజేపీ రాష్ట్ర నాయకుడు రఘువీరా రెడ్డి తన రియల్ ఎస్టేట్ వెంచర్ కి సుమారు 2000 ట్రిప్పుల మట్టిని తరలించాడని గ్రామస్తులు ఆరోపించారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా గుట్టను బ్లాస్ట్ చేసి మరీ మట్టిని తవ్వికెళ్లినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ఏప్రిల్ 21న తహాశీల్దార్‌కు, ఆర్డీఓ కి, ఏప్రిల్ 27న ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదులు చేసినా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో భారీ టిప్పర్లు, ఎక్స్కవేటర్లతో అదనంగా 1500 ట్రిప్పుల మట్టిని తరలించారని పేర్కొన్నారు. అడవికి ఆనుకొని ఉన్న ఈ భూమిని "ఎవరు చూడరులే" అన్న ధోరణితో పూర్తిగా తవ్వేశారని గ్రామస్తులు మండిపడ్డారు. అసలు ఈ భూమి ప్రభుత్వానిదేనని, గతంలో భూస్వామి కల్లెపల్లి లక్ష్మయ్య ప్రభుత్వానికి 20 ఎకరాల మిగులు భూమిగా అప్పగించారని తెలిపారు. రోడ్లు కు ఫోను 14 ఎకరాల 20 గుంటలు మిగిలిందని అన్నారు. అయితే ప్రస్తుతం వడ్డె రమేష్ అనే వ్యక్తి మూడు ఎకరాలు తన భూమిగా చూపించి అనుమతులు పొందడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. 500 ట్రిప్పుల కోసం



ప్రభుత్వానికి రూ.1 లక్ష 90 వేలు చెల్లించినట్లు సమాచారం. అయితే అదనంగా తరలించిన 1500 ట్రిప్పుల ద్వారా ప్రభుత్వానికి సుమారు రూ.5.70 లక్షల ఆదాయ నష్టం వాటిల్లిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మరోవైపు బహిరంగంగా మార్కెట్‌లో ఈ మట్టి హోల్ సేల్ విలువ సుమారు రూ.40 లక్షలకు పైగా ఉంటుందని వారు పేర్కొన్నారు. నర్సాపూర్ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వెంచర్ కోసం ఈ మట్టిని తరలిస్తున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అడ్డు అదుపు లేకుండా మట్టి తవ్వకాల జరిపిన కారణంగా వర్షాకాలంలో భారీ నీటి నిల్వలు ఏర్పడి వన్యప్రాణులకు ప్రమాదం కలిగే అవకాశముందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూములు, సహజ సంపదలను కాపాడాల్సిన అధికారులే నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు విచారణ చేసి ప్రభుత్వ భూమిని రక్షించి ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మెడికల్ రంగాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత

- ప్రజల ఆరోగ్య రక్షణ కోసమే కెమిస్టుల పోరాటం
- చిన్న వ్యాపారులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి
- మా హక్కుల కోసం, ప్రజల భద్రత కోసం మా పోరాటం కొనసాగుతుంది"

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** మైలార్ దేవ్ పల్లి మెడికల్ షాప్ ఓనర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ ఇండియా కెమిస్ట్స్ స్ట్రైక్‌కు స్థానిక మెడికల్ షాప్ యజమానులు భారీగా మద్దతు తెలిపారు. ప్రజల ఆరోగ్య భద్రత, చిన్న వ్యాపారుల పరిరక్షణ లక్ష్యంగా ఈ బంద్ చేపట్టినట్లు అసోషియేషన్ నాయకులు తెలిపారు. ఆన్‌లైన్ మందుల విక్రయాల వల్ల చిన్న మెడికల్ షాపులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. కార్పొరేట్ సంస్థలు భారీ డిస్కౌంట్‌లతో మార్కెట్‌ను ఆక్రమించడం వల్ల స్వయం ఉపాధిపై ఆధారపడిన వేలాది కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ మందుల విక్రయాలను అరికట్టడం ద్వారా ప్రజల ప్రాణాలను కాపాడాలని, మెడికల్ రంగాన్ని బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. "ప్రజల ఆరోగ్య సేవలో మెడికల్ షాపులు ఎల్లప్పుడూ ముందుంటాయిడ మా హక్కుల కోసం, ప్రజల భద్రత కోసం మా పోరాటం కొనసాగుతుంది" అని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సామల సత్యనారాయణ నేత, పాము శేఖర్ నేత, ప్రమోద్, గుండా శ్రీనివాస్, కొండల్ రెడ్డి, పుణీత్, రామారావు, ప్రభాకర్, ప్రశాంత్, భాస్కర్, లక్ష్మీకాంత్, పులి ప్రసాద్ నేత తదితరులు పాల్గొన్నారు







# అమరవాది చెరువు పూడికతీత పనులకు మళ్లీ శ్రీకారం

- మంత్రి చొరవతో పునఃప్రారంభం
- రైతులు, మత్స్యకారులకు ఊరట:వోడ్నాల శ్రీనివాస్



**రామకృష్ణాపూర్, మే 20 (క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అమరవాది చెరువుకు మళ్లీ కళ వచ్చింది. ఎన్నాళ్లుగానో పూడికతో నిండిపోయి నీటి నిల్వ సామర్థ్యం కోల్పోయిన చెరువులో బుధవారం పూడికతీత పనులను తిరిగి ప్రారంభించారు. ఈ పనులు పూర్తైతే ఆయకట్టు రైతులకు, మత్స్యకారులకు ప్రయోజనం చేకూరనుంది. పనుల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ చెరువు పూడికతో నిండిపోవడంతో సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోవడంతో మత్స్యకారుల జీవనోపాధిపైనా ప్రభావం పడిందన్నారు. స్థానిక రైతులు, మత్స్యకారుల సమస్యలను రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి సీఎస్ఆర్ నిధుల కింద రూ.12.69 లక్షలు మంజూరు చేయించారని వెల్లడించారు. అప్పటి జీఎం దేవేందర్, ఇరిగేషన్ డీఈ శారద ప్రత్యేక చొరవతో 9,200 క్యూబిక్ మీటర్ల మేర పూడికతీత పనులకు ఆమోదం లభించిందన్నారు. మధ్యలో నిలిచిపోయిన పనులను స్థానిక కౌన్సిలర్ దాముక శిరీష రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తుల వేణు తదితరులు మళ్లీ మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, మత్స్య సంఘం నాయకులు ఉప్పలయ్య, నూనె శ్రీనివాస్ తదితరుల సమక్షంలో పనులను పునఃప్రారంభించినట్లు చెప్పారు. చెరువులో నుంచి తీసే సారవంతమైన మట్టిని రైతులు ఎలాంటి వివాదాలకు తావులేకుండా పొలాలకు తరలించుకోవాలని సూచించారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి రైతాంగ సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నారని, ఆయనకు కాంగ్రెస్ శ్రేణులు, స్థానిక రైతుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని వోడ్నాల శ్రీనివాస్ పేర్కొన్నారు.

# ఒకటవ వార్డులో రక్షిత మంచినీటి ప్లాంటు ఏర్పాటు

**చౌటుప్పల్,మే 20,క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిగూడెం ఒకటో వార్డు లో దివిస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్షిత మంచినీటి పథకంను బుధవారం మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. వేసవికాలంలో ప్రజల సౌకర్యార్థం రక్షిత మంచి పథకం ఏర్పాటు చేసిన దీవిస్ యజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఒకటో వార్డు కౌన్సిలర్ కొసనం రాకేష్ రెడ్డి, దివిస్ కిషోర్, గోపి, మాజీ కౌన్సిలర్ కొరగాని లింగస్వామి, ఎస్ వెంకట్ రెడ్డి, ఎస్ యాదిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,నల్ల పర్వతాలు యాదవ్,ఈశ్వర్ గౌడ్,ఊదరి యాదయ్య,భగవంతు రెడ్డి, గణేష్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.





## నేడే ప్రారంభం..కాళేశ్వరం సరస్వతి అంత్య పుష్కరాల మహోత్సవం

- రెండు లక్షల మంది భక్తుల రాకపై అధికారుల అంచనా
- కాళేశ్వరంలో అన్ని శాఖల సమన్వయంతో భారీ ఏర్పాట్లు
- భక్తుల భద్రత కోసం కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు
- సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ కొనసాగింపు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న కాళేశ్వరం సరస్వతి అంత్య పుష్కరాలు నేటి నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం పుణ్యక్షేత్రం భక్తజన సందోహంతో కళకళలాడుతోంది.

**అధికారుల అంచనా..**

సరస్వతి నదికి సంబంధించిన ఈ అంత్య పుష్కరాలను పురస్కరించుకొని రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివస్తున్నారు. అధికారులు సుమారు రెండు లక్షల మంది భక్తులు పుష్కర స్నానాల కోసం వచ్చే అవకాశముందని అంచనా వేస్తున్నారు.

**అన్ని శాఖల అధికారులు విస్తృత ఏర్పాట్లు**

పుష్కరాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేసింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య శిబిరాలు, తాత్కాలిక మరుగుదొడ్లు, విశ్రాంతి కేంద్రాలు, భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ప్రధాన పుష్కర ఘాట్ వద్ద ప్రత్యేక బ్యారికేడ్లు ఏర్పాటు చేసి భక్తులు క్రమపద్ధతిలో స్నానాలు ఆచరించేలా చర్యలు తీసుకున్నారు.

**పోలీసుల భారీబందోబస్తు..**

పుష్కర ఘాట్ ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. వందలాది మంది పోలీసు సిబ్బంది, ప్రత్యేక దళాలు, ట్రాఫిక్ పోలీసులు విధుల్లో పాల్గొంటున్నారు. సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోంది. భక్తులు రద్దీ సమయంలో తొక్కిసలాటలకు గురికాకుండా ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేసి, లౌడ్ స్పీకర్ల ద్వారా సూచనలు ఇస్తున్నారు. అదేవిధంగా గోదావరి తీర ప్రాంతాల్లో ప్రమాదాలను నివారించేందుకు ఈతగాళ్లు, విపత్తు నిర్వహణ బృందాలు, అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక అంబులెన్సులు సిద్ధంగా ఉంచారు. చిన్నారులు తప్పిపోకుండా ప్రత్యేక సహాయక కేంద్రాలు కూడా ఏర్పాటు చేశారు.

**భక్తజనసంద్రంగా మారనున్న కాళేశ్వరం**

శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం పరిసరాలు విద్యుత్ దీపాలతో ముస్తాబై ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. భక్తులు పుష్కర స్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పుష్కరాల సందర్భంగా ఆలయ ప్రాంతం భక్తి శ్రద్ధలతో మార్మోగుతోంది. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పుష్కర ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. భక్తులు అధికారుల సూచనలు పాటిస్తూ సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ఉన్నతి.. శిక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

- కుట్టుమిషన్స్, ట్రై సైకిల్స్, తోపుడు బండ్లు పంపిణీ



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):** ఉన్నతి.. శిక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమనగల్, కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు 44 కుట్టుమిషన్లు, 4 ట్రై సైకిల్స్, 3 తోపుడు బండ్లును బుధవారం పంపిణీ చేశారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం తలకొండపల్లి చౌరస్తాలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీఐ జానకిరామ్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ సంతోష్, ఫౌండేషన్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ.. సామాజిక కార్యక్రమాలతో ప్రజలకు సేవ చేయడం ఎంతో అభినందనీయమని మానవ సేవనే... మాధవ సేవ అని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డిని అభినందించారు. డిప్యూటీ తహసీల్దార్ సంతోష్ గారు మాట్లాడుతూ... ఉన్నతి, శిక్ష ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడం, స్కూల్, కాలేజ్ లలో చేస్తున్న సేవ పేద విద్యార్థులకు సహాయ పడుతుందని తలకొండపల్లి డిప్యూటీ తహసిల్దార్ సంతోష్ అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో అవకాశాలు కల్పించాలని తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గుజ్జల మహేష్ కోరారు. సంపాదించిన దాంట్లో వినియోగించడంలో ఎంతో ఆత్మ సంతృప్తి కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... మా ఫౌండేషన్ ద్వారా ముఖ్యంగా విద్య, ఉపాధి, వైద్యం, వ్యవసాయం అనే అంశాలకు ప్రాధాన్యతను ఇస్తుందని చెప్పారు. మహిళలకు స్వయం ఉపాధికి కుట్టు మిషన్స్, తోపుడు బండ్లు ఇచ్చి తొడ్పాటును ఇస్తున్నామని పేర్కొన్నారు. నిజమైన అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్ని దానాల కంటే విద్య దానం చాలా గొప్పదని విద్యా ద్వారా ఒక మనిషి పరిపూర్ణమైన జ్ఞానంతో సమాజానికి అవసరం అనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సెక్రటరీ బండి రఘుపతి, ఏఎస్ఐ సీతారామరెడ్డి, సభ్యులు వంకురి శ్రీరామ్, వసుపుల రమేష్, ఇంజమూరి యాదగిరి శివ, చెన్నకేశవులు, రాములు, చెన్నయ్య, శ్రీశైలం, గోపాల్, పెంటయ్య లబ్ధిదారులు నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పంట వ్యర్థాలను కాల్చొద్దు..రైతులకు 'చందుపట్ల రాజిరెడ్డి' విజ్ఞప్తి

- కంతాత్మకూర్ సమీప ప్రమాదం నేపథ్యంలో అవగాహన
- భూసారం, పర్యావరణానికి తీవ్ర నష్టం అంటున్న నిపుణులు



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** నడికుడ మండలం కంతాత్మకూర్ గ్రామ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదం నేపథ్యంలో రైతులకు పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి కీలక విజ్ఞప్తి చేశారు. పంట వ్యర్థాలను కాల్చడం వల్ల వెలువడే పొగ, విషవాయువులు గాలిలో వ్యాపించి రహదారులపై దట్టమైన పొగమంచు పరిస్థితులు ఏర్పడి ప్రమాదాలకు దారితీస్తున్నాయని తెలిపారు. ఇటీవల జరిగిన ప్రమాదం కూడా ఇలాంటి పరిస్థితుల కారణంగా జరిగినట్లు స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ, పంట అవశేషాలను కాల్చడం వల్ల కేవలం గాలి కాలుష్యమే కాకుండా పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలుగుతుందని హెచ్చరించారు. పొగ వల్ల శ్వాసకోశ సంబంధిత వ్యాధులు పెరగడంతో పాటు వాతావరణ కాలుష్యం అధికమవుతుందని పేర్కొన్నారు. అదే విధంగా భూమిలోని ముఖ్యమైన సూక్ష్మజీవులు, సహజ పోషకాలు కాలిపోవడం వల్ల భూసారం తగ్గిపోతుందని, దీని ప్రభావం భవిష్యత్ పంటల దిగుబడిపై పడుతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు. రైతులు పంట వ్యర్థాలను కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. పంట అవశేషాలను రోటవేటర్‌తో కలియదున్ని, డీకంపోజర్లు చల్లడం ద్వారా కేవలం ఎకరాకు రూ.300 ఖర్చుతోనే సేంద్రియ ఎరువును తయారు చేసుకోవచ్చని వివరించారు. దీంతో భూమి సారవంతం కావడంతో పాటు రైతులకు ఎరువుల ఖర్చు కూడా తగ్గుతుందని తెలిపారు. రైతులందరూ పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశాం

# రాష్ట్ర పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ చైర్మెన్ కు స్వాగతం పలికిన నాయకులు



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ ఛైర్మెన్ గా నియమించబడ్డ శ్రీ సూదిని రాంరెడ్డి ఆత్మీయ సత్కార సభ కార్యక్రమాన్ని బుధవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్న సూదిని రాంరెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి కడ్తాల్ మండల కేంద్రంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గూడూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలను అందిస్తూ, అదేవిధంగా మాడుగుల సర్పంచ్ గా, ఎంపీపీగా ప్రజలకు సేవలందించారని అన్నారు. పార్టీకోసం, ప్రజల కోసం పనిచేసిన వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. పనిచేసిన వారికి కాంగ్రెస్ పార్టీలో తగిన గుర్తింపు ఇస్తుందని గుర్తు చేశారు. సుదిని రాంరెడ్డి చైర్మన్ అయిన సందర్భంగా రాష్ట్ర గ్రామపంచాయతీలన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షించారు. పదవులు రాలేదని ఎవరు నిరుత్సాహం పడవద్దని, రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికీ తగిన ప్రాధాన్యత ఇస్తుందని తెలియచేశారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ రాంరెడ్డి, ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి రెడ్డి మాట్లాడుతూ.. కడ్తాల్ మండల కేంద్రంలో స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలన్నారు. ఈ కార్యక్రమంలో అమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, పట్టణ సర్పంచ్ రాయికంటి బిక్షపతి, వార్డ్ మెంబర్లు మల్లయ్య, ముత్తి కృష్ణ, ఈ డిసిసి ప్రధాన కార్యదర్శి బిక్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, మండల పార్టీ అధ్యక్షుడు బిచ్యా నాయక్, సేవాదళ్ అధ్యక్షుడు లక్ష్మయ్య, టౌన్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికాంత్ గౌడ్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, ఉపాధ్యక్షులు షాబుద్దీన్ ఇమ్రాన్, మండల అధ్యక్షులు బోస్ రవి, నాయకులు బ్రహ్మచారి, చెంటోజీ, యాదయ్య, జాంగీర్ బాబా, మంకీ శ్రీను, శంకర్, రామకృష్ణ, రమేష్, ఎర్రోళ్ల శ్రీను, శ్రీను, కర్రోళ్ల రమేష్, పర్వతాలు, శ్రీశైలం, మూడ రవి, శివ, మహేష్, కుమార్, సూర్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా జెల్లెల పెంటయ్య , కొండమడుగు నర్సింహ్మా ఎన్నిక

**భువనగిరి, మే 20(క్రైమ్ మిర్రర్):** రామన్నపేట మండల కేంద్రంలో 18,19 తేదీలలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలో 33 మందితో నూతన జిల్లా కమిటీ ఎన్నుకున్నారని జిల్లా అధ్యక్షులుగా జెల్లెల్ల పెంటయ్య , ప్రధాన కార్యదర్శిగా కొండమడుగు నర్సింహ్మా జిల్లా ఉపాధ్యక్షులు సిరిపంగి స్వామి, గుంటోజీ శ్రీనివాస్ చారి, రాచకొండ రాములమ్మ , సల్లూరి కుమార్ సహాయ కార్యదర్శులుగా బొల్లు యాదగిరి, గంగాదేవి సైదులు, పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌల్, కూకుట్ల చొక్కాకుమారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరు వెంకట్రాములు ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా ఒక ప్రకటన ద్వారా జిల్లా మూడవ మహాసభలకు ఆతిథ్యమిచ్చి జయప్రదం చేసిన రామన్నపేట మండల కమిటీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ మహాసభలకు జిల్లా వ్యాప్తంగా 250 మంది ప్రతినిధులు పాల్గొన్నారని ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి పేదలు, దళితులు, గిరిజనులు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని, కనీస వేతనాలు చట్టము అమలు చేసి వ్యవసాయ కూలీలకు రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలి, జిల్లాలో ప్రాజెక్టుల కింద, కాలువల కింద, త్రిబుల్ ఆర్ రోడ్ లో భూములు కోల్పోతున్న రైతులతో పాటు భూముల మీద ఆధారపడి





జీవిస్తున్న వ్యవసాయ కూలీలకు కూడా 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని, విబి-జి రాంజీ చట్టాన్ని రద్దుచేసి పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, ఉపాధి హామీలో ఈ - కేవైసీ విధానాన్ని రద్దుచేసి పని ప్రదేశంలో కార్మికులకు తాగడానికి నీళ్లు, నీడ కోసం టెంట్, మెడికల్ కిట్టు, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు భూమిలేని పేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు, మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు, పెన్షన్లు పెంపు, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పథకం పేరుతో దళితులకు ఇస్తానన్న దళిత 12 లక్షల రూపాయలు ఇవ్వాలని, విద్యా, వైద్యం పేదలందరికీ ఉచితంగా అందించాలని, దళిత వాడలు, గిరిజన తండాలు, కూలీ పేటల అభివృద్ధి ప్రత్యేక నిధులు కేటాయించాలని తీర్మానాలు చేయడం జరిగిందని, ప్రభుత్వం వీటిని అమలు చేయకుంటే పోరాటాలు కొనసాగిస్తామని నర్సింహ తెలియజేశారు.

# కడవరకు ఎర్రజెండాతోనే జీవించిన కామ్రేడ్ దొంగల కోటయ్యకు ఘన నివాళి

**పుచ్చలపల్లి సుందరయ్య 41 వర్ధంతి మరియు కోటయ్య స్తూపావిష్కరణ సందర్భంగా రెడ్ షర్ట్స్ వాలంటీర్ల భారీ ప్రదర్శన...**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు జెండాను విడువకుండా పార్టీ పట్ల అచంచల నిబద్ధతతో జీవించిన కామ్రేడ్ దొంగల కోటయ్య స్మారకార్థం నిర్మించిన స్తూపాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రెడ్ షర్ట్స్ వాలంటీర్ల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతిని పరిష్కరించుకుని స్థానిక సత్తెనపల్లి రామకృష్ణ భవన్, ఇందిరానగర్ వద్ద సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిశీచారు. కామ్రేడ్ దొంగల కోటయ్య స్తూపావిష్కరణ కార్యక్రమం సందర్భంగా రెడ్ షర్ట్స్ వాలంటీర్లు భారీ ప్రదర్శనగా బయలుదేరి టేకులపల్లిలోని కోటయ్య స్మారక స్థూపం వరకు ర్యాలీ నిర్వహించారు. పార్టీలోని యువతీ యువకులు రెడ్ షర్ట్స్ డ్రెస్ కోడ్‌తో పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకువచ్చింది. అనంతరం సుత్తి-కొడవలి-నక్షత్రం గుర్తు కలిగిన పార్టీ జెండాను సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బుగ్గవీటి సరళ ఆవిష్కరించారు. అనంతరం కామ్రేడ్ దొంగల కోటయ్య స్మారక స్తూపాన్ని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఆవిష్కరించారు. తదనంతరం సీపీఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రం అధ్యక్షతన జరిగిన సభలో పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ కోటయ్య జీవితం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. పదవులు, వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా భావజాలం కోసం జీవితాంతం నిలబడిన నిజమైన కమ్యూనిస్టు కార్యకర్తగా కోటయ్యను కొనియాడారు. ఆయన చూపిన నిబద్ధత, త్యాగస్ఫూర్తి యువతకు మార్గదర్శకమని అన్నారు. గ్రామీణ జీవితంలో పుట్టి పెరిగిన సాధారణ వ్యక్తిగా ప్రారంభమైన కోటయ్య జీవితం, కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితమైన పోరాటయోధుడి జీవితంగా మారింది. సన్నకారు రైతు కుటుంబంలో జన్మించిన ఆయన, వ్యవసాయం చేసుకుంటూనే కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించారు. పేదల కష్టాలు, కూలీల బాధలను దగ్గరగా చూసిన ఆయన చిన్న వయసులోనే కమ్యూనిస్టు ఉద్యమం వైపు ఆకర్షితులై ఎర్రజెండాను చేతబట్టారు. ఆ జెండాను జీవితాంతం విడవకుండా పార్టీకి అంకితభావంతో పనిచేశారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగినప్పుడు ఇంధన ధరలను పెంచుతున్న ప్రభుత్వం, తగ్గినప్పుడు మాత్రం ధరలను తగ్గించడం లేదని, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల ప్రభావంతో రవాణా ఖర్చులు అధికమై నిత్యావసర సరుకుల ధరలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు. మోడీ అయిదు రాష్ట్రల ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో ధరలు పెంచని కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల అయిపోయిన తర్వాత పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచటం శోచనీయం అని తెలిపారు. దేశంలోని ప్రజలు పొదుపుచర్యలు పాటించాలని మోదీ ప్రజలకు పిలుపు నివటం సిగ్గుచేటు అన్నారు. దేశంలోని కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ అనేక దేశ పర్యటనలు మోడీ చేస్తున్నారని ఆరోపించారు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బుగ్గవిటి సరళ మాట్లాడుతూ పార్టీలో పెద్ద పదవులు చేపట్టకపోయినా సాధారణ కార్యకర్తగా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఉద్యమానికి ఎన్నో ఆటుపోటులు, నిర్బంధాలు, వ్యక్తిగత ఇబ్బందులు ఎదురైనా ఆయన పార్టీ పట్ల నమ్మకాన్ని కోల్పోలేదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కామ్రేడ్ దొంగల కోటయ్యకు విప్లవ జోహార్లు అర్పించారు. "కడవరకు ఎర్రజెండాతోనే" అనే ఆయన జీవన సందేశం కమ్యూనిస్టు ఉద్యమ కార్యకర్తలకు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ కళ్యాణం వెంకటేశ్వరావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు యర్రా శ్రీనివాసరావు జిల్లా కమిటీ సభ్యులు దొంగల తిరుపతిరావు టి.విష్ణు వర్ధన్ పి రమ్య జబ్బర్ మీరా సాహెబ్ యస్. నవీన్ రెడ్డి పి ఝాన్సీ భూక్యా శ్రీనివాసరావు మండల కార్యదర్శులు బి. సుదర్శన్ నాగుల్ మీరా ఉపేందర్ వజినేపల్లి శ్రీనివాస్ మాజీ కార్పొరేటర్లు యర్రా గోపి వెంకట్రావు ప్రముఖ లాయర్ లు కొల్లి సత్యనారాయణ ఎడునూతల శ్రీనివాస్ రావు మందడపు శ్రీనివాస్ రావు చింతనిప్పు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.





# అరుణోదయ నాగన్నను పరామర్శించిన ప్రజానాట్యమండలి బృందం

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రజాపాటలను తన భుజానికి ఎత్తుకొని ప్రజాపాటకు అంకితమై పాటల బాటసారిగా చివరి కంఠ ప్రజలకే అంకితమై జీవిస్తున్న అరుణోదయ నాగన్న గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనను ఈరోజు స్పర్శ హాస్పిటల్ నందు ప్రజానాట్యమండలి బృందం మరియు ప్రజానాట్యమండలి పాటల పెద్దన్న జగనన్న పరామర్శించారు. ప్రజానాట్యమండలి నాయకులు మాట్లాడుతూ నాగన్న ఆరోగ్య పరిస్థితి విషమించి కోలుకున్నాడు అని సంతోషించేలోపే మళ్ళీ వైద్యం చేయించుకోవాల్సిన స్థితికి చేరుకోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆయన త్వరగా కోలుకొని మళ్ళీ ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. ప్రజా పాటకు అంకితమైన ఒక ప్రజా కళాకారున్ని గుండె నిండా నింపుకొని కాపాడుకోవడం కోసం వెన్నుదన్నుగా నిలిచినటువంటి ఆయన స్నేహితులు, సహచరులు, అభిమానులు, ముఖ్యంగా నాగన్నను కంటికి రెప్పలాగా కాపాడుకుంటున్న స్పర్శ భాస్కర్ లను హృదయపూర్వకంగా అభినందించారు. నాగన్నను పరామర్శించిన వారిలో ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల సదానంద్ జిల్లాఉపాధ్యక్షులు కే నరేంద్ర చరణ్ జిల్లా నాయకులు లింగయ్య ఉపేందర్ గోపాల్ రావు వీరబాబు కరకపల్లి రాయమల్లు తదితరులు ఉన్నారు.

# మందమర్రిలో బైక్ దొంగ అరెస్ట్

**4 ద్విచక్ర వాహనాల స్వాధీనం**

**మందమర్రి, మే 20(క్రైమ్ మిర్రర్):** మందమర్రి పట్టణంలో వరుస బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు సీఐ రమేష్ బుధవారం వివరాలు వెల్లడించారు. శాంతినగర్‌కు చెందిన గటాడి లక్ష్మీనారాయణ(48) స్థానిక పెట్రోల్‌బంకులో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో బైక్ దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. పట్టణంలో నిర్లక్ష్యంగా పార్క్ చేసిన వాహనాలను లక్ష్యంగా చేసుకుని మాస్టర్‌కీ సహాయంతో అపహరించేవాడని పేర్కొన్నారు. ఇటీవల పోలీస్‌స్టేషన్ పరిధిలో వరుసగా బైక్‌లు మాయమవుతుండటంతో బాధితుల ఫిర్యాదుల మేరకు పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వాహన తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో బుధవారం అనుమానాస్పదంగా తిరుగుతున్న లక్ష్మీనారాయణను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు దొంగతనాలను ఒప్పుకున్నట్లు తెలిపారు. నిందితుడి సమాచారం మేరకు క్రైమ్ నెంబర్లు 99 100 110 112/2026 కేసులకు సంబంధించిన నాలుగు బైకులను రికవరీ చేసినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న వాటిలో స్ప్లెండర్ ప్రో ,స్ప్లెండర్ ప్లస్, రెండు హెచ్ఎఫ్ డీలక్స్ బైకులు ఉన్నాయి. కేసును ఛేదించిన ఎస్సై నరేష్‌తో పాటు సిబ్బంది రాకేష్, మహేష్, చైతన్యలను సీఐ అభినందించారు. నిందితుడిని కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వాహనదారులు తమ బైక్‌లను సురక్షిత ప్రదేశాల్లోనే పార్క్ చేయాలని, హ్యాండిల్ లాక్‌తో పాటు అదనపు లాకులు వినియోగించాలని సీఐ రమేష్ సూచించారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్, మీర్‌పేట్, ప్రాంతాలలో నెలకొన్న పలు ప్రజా సమస్యలపై రాష్ట్ర మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుని కలిసి వినతి పత్రాలు మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలపై అధిక భారం పడుతున్న ప్రాపర్టీ టాక్స్‌లను తగ్గించాలని కోరారు. అలాగే బడంగ్‌పేట్ ప్రాంతంలో 33 కేవీ హై టెన్షన్ లైన్ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పేద ప్రజల కోసం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి అర్హులైన లబ్ధిదారులకు అందజేయాలని, బలాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టాలని కోరారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో పబ్లిక్ స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అల్మాస్‌గూడ ప్రాంతంలో కన్వర్షన్ గ్రీన్ జోన్ మరియు రెసిడెన్షియల్ జోన్‌కు సంబంధించిన హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ సమస్యలను పరిష్కరించాలని, ముఖ్యంగా స్లమ్ ప్రాంతాలలో హెచ్ఎండబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో ప్రతి కుటుంబానికి 20 లీటర్ల ఉచిత మంచినీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు సంబంధించిన ఈ సమస్యలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ కాలనీల అసోసియేషన్ సభ్యులు, బడంగ్‌పేట్‌మీర్‌పేట్ మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలోకి బిజెపి నాయకుడు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం నాదర్గుల్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు తోట అరవింద్ రెడ్డి బుధవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అరవింద్ రెడ్డికి కేఎల్ఆర్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తోట అరవింద్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజా పాలన' ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర ప్రగతికి ఆకర్షితుడినై కాంగ్రెస్‌లో చేరినట్లు ప్రకటించారు. మరీ ముఖ్యంగా మహేశ్వరం నియోజకవర్గంలో కేఎల్ఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి, తాను బీజేపీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాదర్గుల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెత్తుల ఆనంద్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్, సీనియర్ నాయకులు బంగారి అశోక్, మర్రి శశాంక్ రెడ్డి, గడ్డం చిన్న, యధం కుమార్, మరాటి నర్సింగ్, మల్లెపూల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ మందుల అమ్మకాలను నిలిపివేయాలి.

- చిట్యాలలో మెడికల్ షాపుల బంద్, భారీ ర్యాలీ




**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ పిలుపు మేరకు నల్లగొండ జిల్లా కెమిస్ట్ & డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం చిట్యాల పట్టణంలో మెడికల్ షాపుల బంద్ నిర్వహించారు. ఆన్‌లైన్ మందుల అమ్మకాలను నిలిపివేయాలని, నకిలీ మందుల విక్రయాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈ బంద్ చేపట్టారు. అలాగే మందుల అక్రమ అమ్మకాలను నియంత్రించాలని, కార్పొరేట్ సంస్థలు ఇస్తున్న అధిక డిస్కౌంట్లపై నియంత్రణ తీసుకురావాలని కోరారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు నకిలీ మందుల విక్రయాలను పూర్తిగా నివారించాలని డిమాండ్ చేశారు. చిట్యాల పట్టణం, మండల వ్యాప్తంగా మెడికల్ షాపులు మూసివేసి బంద్ పాటించారు. అనంతరం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో బ్యానర్లు ప్రదర్శిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు వల్లపు నరేందర్, గౌరవ అధ్యక్షుడు అంతటి అంజయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు ఏనుగు శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి కైరం కొండభాస్కర్, సభ్యులు ఎస్.వెంకన్న, అంతటి స్వామి, నవీన్ రెడ్డి, గంజి శ్రీనివాస్, గంజి గోవర్ధన్, శ్రీశైలం, లింగస్వామి, నగేష్, భరత్, అరుణ్ కుమార్, రాజశేఖర్, వెంకటేశం, విక్రమ్, పాషా,రాకేష్ గౌడ్, మధు, దుర్గయ్య, మెహర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర కేబినెట్‌లో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి

- జర్నలిస్టుల పట్ల వివక్ష లేకుండా సానుకూలంగా సమస్యలను పరిష్కరించాలి
- రాష్ట్ర ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్



**హైదరాబాద్ (క్రైమ్ మిర్రర్):** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను ఈనెల 23న జరిగే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో చర్చించి పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన రెండేళ్లలో దాదాపు ముప్పై సార్లు మంత్రివర్గ సమావేశాలు జరిగాయని, కానీ ఇంతవరకు ఏ ఒక్క మంత్రివర్గ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చ జరపలేదని అన్నారు. కనీసం రేపు జరగబోయే మంత్రివర్గ సమావేశంలోనైనా జర్నలిస్టు ప్రధాన సమస్యలపై చర్చించి సమస్యలను పరిష్కరించాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయినా.. ఇంతవరకు కొత్త అక్రెడిటేషన్ కార్డుల ప్రక్రియ పూర్తికాలేదని, జీవో 252 జారీ చేసిన గత నాలుగు మాసాల్లో మూడు సవరణలు ఆరు అభ్యంతాలు, కోర్టు కేసులతో అక్రెడిటేషన్ కార్డుల ప్రక్రియ నత్తనడకలా సాగుతుందని అన్నారు. జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. హెల్త్ కార్డులు లేక అనేకమంది జర్నలిస్టులు ఆరోగ్య సమస్యలతో ప్రైవేట్, కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్యం లభించక ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న, మధ్య తరహా పత్రికలకు గత రెండేళ్లుగా ప్రభుత్వం జారీచేసిన అడ్వర్టైజ్మెంట్స్ బిల్లులు ఇవ్వలేదని, బిల్లుల బకాయిలు చెల్లించకపోగా, అడ్వర్టైజ్మెంట్స్ ఇవ్వడం కూడా ఆపేసారని ఆయన ధ్వజమెత్తారు. రెండేళ్లుగా బిల్లులు రాక అనేక చిన్న, మధ్య తరహా పత్రికలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని, చాలా పత్రికలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ళు జర్నలిస్టుల జీవితాలతో చెలగాటం ఆడిందని, చిన్న, మధ్య తరహా పత్రికలను అణిచివేసిందని, ఈ ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో వ్యవహరిస్తున్నదని మామిడి సోమయ్య విమర్శించారు. జర్నలిస్టుల సంక్షేమానికి కొత్త మీడియా పాలసీ చేస్తామని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళ స్థలాలిస్తామని, అక్రిడిటేషన్ కార్డులు, ఆరోగ్య భీమా పథకం కార్డులు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్లుగా ఏదీ అమలు చేయలేదని అన్నారు. జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపకుండా సానుకూలంగా సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. రాష్ట్ర రాజధానిలో ఎటువంటి వివక్ష, వివాదం లేకుండా, సాంకేతికపరమైన సమస్యలు ఎదురుకాకుండా అర్హులైన జర్నలిస్టులందరికి త్వరితగతిన ఇళ్లస్థలాలు కేటాయించాలని ఆయన కోరారు.

## కుటుంబ కలహాల నేపథ్యంలో భర్తపై వేటకొడవలితో దాడి చేసిన భార్య



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం గొర్లపాడుతండాలో కుటుంబ కలహాల నేపథ్యంలో భార్య భర్తపై వేటకొడవలితో దాడి చేసిన ఘటన కలకలం రేపింది. స్థానికుల వివరాల ప్రకారం, భార్య రుక్కమ్మ మరియు భర్త వీరన్న మధ్య కొంతకాలంగా కుటుంబ విభేదాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఇద్దరి మధ్య జరిగిన ఘర్షణ తీవ్రరూపం దాల్చడంతో రుక్కమ్మ భర్త వీరన్నపై వేటకొడవలితో దాడి చేసినట్లు సమాచారం. అనంతరం బయటకు వెళ్లి వచ్చిన వారి కుమారుడు ఇంటి ఆవరణలో రక్తపు మరకలు గమనించి లోపలికి వెళ్లి చూడగా, వీరన్న తీవ్ర గాయాలతో పడిఉండటాన్ని గుర్తించాడు. వెంటనే స్థానికుల సహాయంతో బాధితుడిని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబ కలహాల కారణంగానే ఈ దాడి జరిగినట్లు ప్రాథమికంగా భావిస్తున్న పోలీసులు పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

# కాటారం సబ్ డివిజన్‌లో మెడికల్ షాపుల సంపూర్ణ బంద్ విజయవంతం

- ప్రజల సహకారానికి మెడికల్ షాపు యాజమాన్యాల కృతజ్ఞతలు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా కాటారం సబ్ డివిజన్ పరిధిలో బుధవారం నిర్వహించిన మెడికల్ షాపుల సంపూర్ణ బంద్ విజయవంతంగా కొనసాగింది. వివిధ సమస్యల పరిష్కారం కోసం పిలుపునిచ్చిన ఈ బంద్‌కు స్థానిక మెడికల్ షాపు యాజమాన్యాలు, ఫార్మసిస్టులు ఐక్యంగా మద్దతు తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మెడికల్ షాపులు స్వచ్ఛందంగా మూసివేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మెడికల్ షాపుల యాజమాన్యాలు మాట్లాడుతూ, బంద్‌ను విజయవంతం చేయడంలో సహకరించిన ప్రజలు, వ్యాపార వర్గాలు మరియు సంబంధిత సంఘాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన మందులు అందించే చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఫార్మసీ రంగానికి సంబంధించిన పలు సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు




# పెగడపల్లి మండల వర్తక సంఘం అధ్యక్షుడిగా గంప వెంకటరమణ ఏకగ్రీవం - వైశ్య సంఘం ఘన సన్మానం..!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** పెగడపల్లి మండల వర్తక సంఘం అధ్యక్షుడిగా గంప వెంకటరమణ గారు వరుసగా ఆరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనపై ఉన్న నమ్మకంతో వర్తక సంఘం సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది.



**ఘనంగా సన్మానం - స్వీట్ల పంపిణీ**

వెంకటరమణ ఆరోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా వైశ్య సంఘం నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విజయోత్సవంగా అందరికీ స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు మరియు వర్తక సంఘం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చెట్ల శీను.కట్టుకం భాస్కర్.కిరణ్ కుమార్.పెద్ది రమేష్.అనంతల మునీందర్.ఎల్లిమెల్లి ప్రసాద్. శ్రీనివాస్ పంతులు మరియు ఇతరులు ఉన్నారు. ఈ సందర్భంగా గంప వెంకటరమణ గారు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఆరోసారి బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని వర్తకుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.



# వివాహ వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న దైద రవీందర్

**నకిరేకల్ క్రైమ్ మిర్రర్:** నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి - అరుణ వివాహ వార్షికోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అధిక సంఖ్యలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు

# సిపిఎం ఆధ్వర్యంలో సుందరయ్య వర్ధంతి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** పీడిత ప్రజల కోసం జీవించి , కమ్యూనిస్టు సిద్ధాంతం కోసం జీవితాంతం పోరాడిన మహా నాయకుడు కా, పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మున్సిపల్ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో మంగళవారం నాడు రాత్రి సిపిఎం ఆధ్వర్యంలో సుందరయ్య వర్ధంతి జరిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం గ్రామంలో మేడే ఊరేగింపు నిర్వహించి, ఏర్పాటు చేసిన సిపిఎం జెండాలను నగేష్, గ్రామ శాఖ కార్యదర్శి పాలమాకుల అర్జున్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, చొప్పరి లింగయ్య, పోతులూరి,నాగిళ్ళ స్వామి, బొబ్బిలి శ్రీనివాసరెడ్డి లింగయ్య చారి పాల్గొన్నారు.





# ఘనంగా లోడి స్వామి వర్ధంతి

**ఆత్మకూరు(ఎం),మే20/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన బాలాజీ విజ్ఞాన మందిరం కరస్పాండెంట్,టిడిపి పార్టీ మండల నాయకుడు లోడి స్వామి గౌడ్ 24వ వర్ధంతిని మండల కేంద్రంలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు,కుటుంబ సభ్యులు,విద్యార్థులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు నాయక్,ఎస్ ఐ లక్ష్మీనారాయణ,సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, అఖిలపక్ష నాయకులు బీసు చందర్ గౌడ్ ,జెన్నాయికోడె నగేష్,కోరె బిక్షపతి,యాస ఇంద్రారెడ్డి,బొబ్బల ఇంద్రారెడ్డి, రచ్చ గోవర్ధన్,యాస బుచ్చిరెడ్డి, బొబ్బల పద్మారెడ్డి,పంజాల నరసయ్య గౌడ్,నాతి రాజు గౌడ్,పోతగాని మల్లేశం గౌడ్, కుటుంబ సభ్యులు లోడి శ్రీనివాస్ గౌడ్,లోడి భాస్కర్ గౌడ్, లోడి రామకృష్ణ గౌడ్,లోడి శ్రీశైలం గౌడ్, లోడి దేవేందర్ గౌడ్,భార్య లోడి అంజమ్మ,సుగుణమ్మ, సుమలత,శ్రీలత,మమత తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టర్ పట్టా(పిహెచ్డీ)పొందిన మైలారం రవి

**ఆత్మకూరు(ఎం),మే20/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలం మటూర్ గ్రామానికి చెందిన మైలారం ఇస్తారి సత్తమ్మల కుమారుడు మైలారం రవి వంద ఏళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టర్ పట్టా (పీహెచ్డీ)పొందారు. ఆయన తన ప్రాథమిక విద్యను మటూర్ ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి చేశారు. పేద కుటుంబంలో జన్మించిన రవి,"చదువుకు పేదరికం అడ్డు కాదు"అని నిరూపిస్తూ కష్టపడి చదివి డాక్టరేట్ సాధించారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి మాజీ వైస్ చైర్మన్ మరియు శాతవాహన విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ అయిన ప్రొఫెసర్. ఎస్. మల్లేష్ పర్యవేక్షణలో "రేషనలిజం ఇట్స్ ఇంపాక్ట్ ఆన్ కాంటెంపరరీ ఫిలాసఫికల్ స్కూల్స్" అనే అంశంపై పరిశోధన నిర్వహించారు. సమాజంపై హేతువాద ప్రభావం ఎలా ఉందనే అంశమే ఈ పరిశోధన ప్రధాన సారాంశమని తెలిపారు. తన డాక్టరేట్‌ను తన తండ్రికి అంకితం చేస్తున్నట్లు రవి భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా రవికి కుటుంబ సభ్యులు, మిత్రులు, గ్రామస్థులు మరియు అధ్యాపకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

